


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

## సూర్యాపేట బంద్‌కు రైల్వే సాధన సమితి సంపూర్ణ మద్దతు

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేటకు బుల్లెట్ రైలు సాధన కోసం ఉద్యమిస్తున్న నాయకులు ఈ నెల 18న పిలుపునిచ్చిన సూర్యాపేట పట్టణ బంద్‌కు రైల్వే సాధన సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బంద్‌కు కేవలం సంఘీభావం తెలియజేయడమే కాకుండా క్రియా శీలంగా పాల్గొనాలని నిర్ణయించినట్లు సమితి కన్వీనర్ దేగల జనార్ధన్, కో కన్వీనర్ రాచూరు ప్రతాప్ తెలిపారు. గురువారం సూర్యాపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గౌరవ సలహాదారు లింగంపల్లి భద్రయ్య, కన్వీనింగ్ కమిటీ సభ్యులు నల్లపాటి అప్పారావు, అక్కినేపల్లి రాముతో కలిసి వారు మాట్లాడారు.సూర్యాపేటకు సామాన్య రైలును సాధించడమే తమ సమితి తొలి ప్రాధాన్యతని, బుల్లెట్ రైలు కోసం ఉద్యమిస్తున్న నాయకులు బుల్లెట్ రైలుకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. అయితే రెండు ఉద్యమాల అంతిమ లక్ష్యం సూర్యాపేటకు రైల్వే సౌకర్యాన్ని సాధించడమేనని పేర్కొన్నారు. బుల్లెట్ రైలు ఉద్యమ నాయకులు సైతం సామాన్య రైలు కోసం పోరాటానికి సిద్ధంగా ఉన్నందున బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు.సామాన్య రైలు, బుల్లెట్ రైలు కోసం జరుగుతున్న రెండు ఉద్యమాలను సూర్యాపేట ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. రెండు రైళ్లను సాధించా లన్నది ప్రజల ఆకాంక్షగా మారిందని, ఈ లక్ష్యంతో జరుగుతున్న




పోరాటాల్లో పరస్పర సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రాధాన్యతల్లో తేడాలున్నప్పటికీ సూర్యాపేటకు రైల్వే సౌకర్యం సాధిం చాలనే ఉమ్మడి లక్ష్యం కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

**-వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలి**

సూర్యాపేట పట్టణ బంద్‌కు శ్రీ వాసవి సేవా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆ సమితి అధ్యక్షుడు బచ్చు పురుషోత్తం తెలిపారు. సూర్యాపేటకు రైల్వే సౌకర్యం సాధించడం పట్టణ అభివృద్ధితోపాటు వ్యాపార, వాణిజ్య రంగాల విస్తరణకు ఎంతో అవస రమని పేర్కొన్నారు. పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సంస్థల నిర్వాహకులు స్వచ్ఛందంగా తమ సంస్థలను మూసివేసి బంద్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సూర్యాపేటకు రైలు సాధించాలనే ప్రజల ఆకాంక్షకు వ్యాపార వర్గాలు అండగా నిలవాలని కోరారు. సూర్యాపేటకు రైల్వే సౌకర్యం సాధించాలనే ప్రజల ఆకాంక్షను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ల డంలో ఈ బంద్‌కు ప్రాధాన్యత ఉందని నాయకులు పేర్కొన్నారు. సామాన్య రైలు, బుల్లెట్ రైలు కోసం జరుగుతున్న రెండు ఉద్యమాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. శుక్రవారం జరిగే బంద్‌ను శాంతియుతంగా, స్వచ్ఛందంగా విజ యవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.




## అన్నిదానాల్లో అన్నదానం గొప్పది

భానుపురి/ సూర్యాపేట కల్చరల్



అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల ఝాన్సీ రమేష్, గాలి సాయికిరణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 43వ వార్డ్ నెహ్రూ నగర్ లో కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రమేష్ సౌజన్యంతో జరుగుతున్నగణేష్ నవరాత్రి ఉత్సవాల 38వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద బత్తుల వెంకటరాజు రమణమ్మ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. గత 38 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకో వాలన్నారు. ఆ గణనాథుని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఉత్సవ కమిటీ వారికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ శ్రీరామ్ కుమార్ స్రవంతి, సుంకరి సందీప్ శ్రావణి,యాపాల వెంకటరెడ్డి అరవింద, మహమ్మద్ రఫీ, మట్టపల్లి లింగయ్య సత్యవతి, గుంజ రామకృష్ణ కోటేశ్వరి, శ్రీరామ్ భవాని,బత్తుల నాగరాజు, మెకానిక్ మస్తాన్, కుంచం దుర్గారావు,కరాటే సయ్యద్, మీనయ్య, వేముల మోహన్, నక్కల రవి, పామిశెట్టి బాలయ్య, నిఖిల్, వెంకన్న, రఘు, శ్రీనివాస్, లింగయ్య, ప్రమీల,లావణ్య, విజయ, రమణి, రమణ, నిర్మల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూములను కాపాడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

భానుపురి/సూర్యాపేట టౌన్

22-A భూముల అంశాన్ని అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని తెలంగాణ హ్యాండ్లూమ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, పీసీసీ అధికార ప్రతినిధి దూడం వెంకట రమణ గ డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అన్నారు.గురువారం సూర్యాపేట పట్టణంలోని వైట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజల పట్టా భూములకు సంబంధించి అనేక సమస్యలు తలెత్తాయని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ చెబుతోందన్నారు. భూముల రికార్డులు, నిషేధిత జాబితాలు, ప్రభుత్వ భూములకు సంబంధించిన వ్యవహారాలపై సమగ్రంగా పరిశీలన జరగాల్సిన అవసరం ఉందన్నారు.22-A పేరుతో ప్రజలను భయపె ట్టొద్దు.. నిజమైన పట్టాదారుడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది” అని స్పష్టం చేశారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కాలం నుంచి కొనసాగుతున్న 22-ఏ నిషేధిత భూముల జాబితా బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల అధికా రంలో ఉన్న సమయంలోనూ కొనసాగిందని వారు గుర్తుచేశారు. ప్రస్తుతం పాత భూ రికార్డులను పరిశీలిస్తూ, నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.440 ఎకరాల భూమి ఎవరిది? ప్రజలదా? ప్రభుత్వానిదా? లేక అధికారాన్ని అడ్డుపెటు కుని సంపాదించిన ఆస్తులా?” అని వారు ప్రశ్నించారు. ఇటీవల అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం, కేసీఆర్ కుటుంబం, కేటీఆర్ కుటుంబం, హరీశ్‌రావు కుటుంబం, కవిత కుటుంబం, జోగినిపల్లి సంతోష్‌కుమార్ కుటుంబం తదితరులకు సంబంధించి మొత్తం సుమారు 439.30 ఎకరాల భూములు తొమ్మిది జిల్లాలు, 24 మండలాలు, 31 గ్రామాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ వివరాలు ఆయా భూ రికార్డుల ఆధారంగా పూర్తి స్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.స్థానిక మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కుటుంబానికి సంబంధించి రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూరు గ్రామంలోని భూములపైనా విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు.ఇదే విధంగా 2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు, వారి కుటుంబ సభ్యుల ఆస్తులపై కూడా చట్టబద్ధమైన, నిష్పాక్షికమైన విచారణ జరగాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల అసెంబ్లీ చర్చలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి సంబంధించిన ఫామ్‌హౌస్‌తో 11.5 ఎకరాల ఇనాం భూమి సంబం ధంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నలు లేవనెత్తినట్లు నివేదికలు పేర్కొన్నాయి.ప్రభుత్వ భూమిని కాపాడటం ఒక వైపు.. నిజమైన పట్టాదారుడికి న్యాయం చేయడం మరో వైపు.. ఈ రెండింటినీ సమతుల్యం చేయడమే ప్రజా ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

**-పారదర్శకమైన భూ భారతితో పేదలకు న్యాయం**




పేదల భూములకు రక్షణ కల్పించడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా భూ భారతి వ్యవస్థను తీసుకొచ్చామని వారు తెలిపారు. తెలంగాణ భూ భారతి చట్టం--2025కు సంబంధించిన నిబంధనలు 2025 ఏప్రిల్ 14 నుంచి అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.భూ భారతి ద్వారా ప్రతి భూ యజమాని, ముఖ్యంగా పేదలకు తమ భూమికి సంబంధించిన హక్కులు, రికార్డుల విషయంలో న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్, డీసీసీ మాజీ కార్యదర్శి నాగుల వాసు, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సూర్యాపేట చేనేత సహకార సంఘం డైరెక్టర్ యలగందుల సాయినేత, తెలంగాణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్, పీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి రామడుగు నవీన్, వెలుగుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ కీర్తిపతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా నిలిపిన యుగపురుషుడు నరేంద్ర మోడీ

భానుపురి /సూర్యాపేట టౌన్

భారతదేశ కీర్తిపతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిపిన మన యుగపురుషుడు, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను సూర్యాపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యాలయ ంలో అత్యంత వైభవంగా మరియు ఉత్సాహభరిత వాతావ రణంలో నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయ కులు,మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వం రావు సమక్షంలో, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల మధ్య ప్రధాని మోడీ జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ, మోడీ ఆయురా రోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడు తూ, దేశ సంక్షేమమే శ్వాసగా, దేశ రక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న నిరుపమాన నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో సాధించిన ప్రగతి, అమలు చేసిన సంక్షేమ పథకాలు భారతదేశ చరిత్రలోనే సువర్ణాక్ష రాలతో లిఖించదగ్గవని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర



నాయకులు సంకినేని వరుణ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్ ,పీఎం విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ సలిగంటి వీరేందర్, మండల అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి , తాళ్లపల్లి మధు , మాధవరపు అనిల్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పేర్వాల లక్ష్మణ్ రావు ,జిల్లా నాయకులు బండపల్లి శ్రీనివాస్, యార్లగడ్డ రామారావు, ఎలుగూరి రామ్మూర్తి, సిరిపంగి ప్రసాద్, రాపోలు ఉపేందర్,బూర లక్ష్మణ్ గౌడ్, ఎదుల గోపి యాదవ్, బొల్లం సాంబశివరావు, శీలం శ్రీనివాస్ ,ధరావత్ లక్ష్మణ్, వలపట్ల మహేష్, మహిళా నాయకురాలు గుండు కల్పన, వీరవెల్లి ఉమా, బొల్లం నాగమణి మరియు మండ లాల నాయకులు మొండి కత్తి శివాజీ, తండ అంజయ్య, గన్నోజు భరత్ ,మోదాల శ్రీనివాస్, మామిడి వెంకన్న, ఆరూరి సురేష్, పచ్చిపాల సైదులు, లుణావత్ రవీందర్, సంగు కరుణాకర్, కడారి రాజేందర్ రెడ్డి , పోల వెంకటేశ్వర్లు, శశిధర్ నాయుడు, నర్సింగ్ నరేష్ మోర్చాల అధ్యక్షులు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల మల్సూర్ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



భానుపురి/మోతె

సూర్యాపేట నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పని చేసిన మాజీ ఎమ్మెల్యే,ప్రజా ఉద్యమ నాయకుడు ఉప్పల మల్సూర్ కుటుంబ పరిస్థితులపై వచ్చిన కథనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం మోతె మండలం సిరికొండలోని మల్సూర్ కుటుంబ సభ్యులను స్వయంగా కలిశారు.మల్సూర్ కుటుంబం నివసిస్తున్న ఇంటిని,అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్సూర్ కోడళ్లు పుష్పలత,యశోదలకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరు చేయిస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్స్ ప్రతులను జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేశారు.

# సకల కళలకు ఆరాధ్య దైవం విశ్వకర్మ భగవానుడు





భానుపురి /సూర్యాపేట కల్చరల్

సృష్టిలో ఉన్న సకల కళలకు, వృత్తులకు ఆరాధ్య దైవం విశ్వకర్మ భగవానుడని సూర్యాపేట స్వర్ణకార సంఘం అధ్యక్షులు పరిపూర్ణచారి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలో అయ్యగారు వజ్రాల అన్వేష్ చేతుల మీదుగా విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమం రంగు దిలీప్ కుమార్, శ్రీదేవి దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపూర్ణచారి మాట్లాడుతూ.. విశ్వ కర్మను సృష్టికి మూలకర్తగా, దేవ శిల్పిగా భక్తులు కొలుస్తారని అన్నారు. ప్రతి సంవత్సరం కన్యా సంక్రాంతి సందర్భంగా విశ్వకర్మ జయంతిని జరుపు కుంటారని తెలిపారు. ఇంజనీర్లు, చేతివృత్తులవారు, మెకానిక్‌లు, కార్మికులు, పరిశ్రమల యజమానులు తమ వృత్తి నైపుణ్యాలు మరింత అభివృద్ధి చెందాలని, పనుల్లో నైపుణ్యం, సామర్థ్యం పెంపొందాలని విశ్వకర్మను భక్తిశ్రద్ధలతో స్మరించు కుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి నర్సింహాచారి, ఉపాధ్య క్షులు దామోద రచారి, కోశాధికారి శంకర్, కమిటీ సభ్యులు శ్రీపాద లక్ష్మణచారి, కె. శంకర్, బండపల్లి పాండురంగాచారి, భాస్కరచారి, వజ్రాల శ్రీను, విశ్వకర్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కి వాటర్ ప్రూఫ్ టెంట్ బహుకరణ



భానుపురి/ సూర్యాపేట

సూర్యాపేట కు రైలు రావాలని గత కొన్ని రోజుల నుండి రిలే నిరాహార దీక్ష చేస్తున్న బుల్లెట్ ట్రైన్ సాధన సమితి వారి కోరిక మేరకు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ నాయకులు చింత వెంకన్న లు బుల్లెట్ ట్రైన్ సాధన సమితి వారికి వాటర్ ప్రూఫ్ టెంట్ బహుకరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 8న పట్టణ ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్ష కార్యక్రమంలో సాధన సమితి కమిటీ వారి కోరిక మేరకు టెంటు బహుకరించినట్లు చెప్పారు. ఈ కార్య క్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సూర్యాపేట బంద్ ను విజయవంతం చేయండి



భానుపురి /సూర్యాపేట టౌన్

జాతీయ రహదారి 65 ఆనుకొని బుల్లెట్ ట్రైన్ రావాలని కోరుతూ గురువారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పక్షాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఎందుకు సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరు బందు సంపూర్ణం చేయాలని పిలుపునిచ్చారు. సుమారు 200 బైకులతో 400 మంది అట్ల పక్షాల నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ప్లకార్డులు పట్టుకొని బందును విజయవంతం చేయాలని కోరుతూ నినాదాలు పెద్ద ఎత్తున చేశారు. దీక్ష శిబిరం నుండి మొదలుకొని శంకర్ విలాస్ సెంటర్ కొత్త బస్టాండ్ మీదుగా ఆర్టీసీ డిపో వద్దకు వెళ్లి అనంతరం కూడా రోడ్డులో కాల్వ వద్ద నుండి తిరిగి కొత్త బస్టాండు నుండి ఖమ్మం ఎక్స్ రోడ్డు అంబేద్కర్ బొమ్మ చర్చి కాంపౌండ్ మీదుగా రాఘవ ప్లాజా బిఎస్సార్ సెంటర్ పూల సెంటర్ బొడ్రాయి బజార్ పాత బస్టాండు అదేవిధంగా కోర్టు చౌరస్తా నుండి తిరిగి దీక్షా శిబిరం వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా పాలనకు ప్రధాన లక్ష్యం

భానుపురి/సూర్యాపేట టౌన్

ప్రజా సంక్షేమం, ప్రజల భాగస్వామ్యంతోనే నిజమైన ప్రజా పాలన సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సూర్యాపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో కార్యాల యంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనం తరం మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూలి.. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన పోలీస్ చర్య అనంతరం హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కావడంతో ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిందని తెలిపారు. ఈ చారిత్రక పరిణామం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించడమే ప్రజా పాలన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. తాగునీరు,పారిశుద్ధ్యం,రహదారులు, డ్రైనేజీ, పచ్చ దనం తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ సూర్యా పేట పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకె ళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తా మని నివేదిత తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాన్ని పరిశు భ్రంగా, సుందరంగా తీర్చిదిద్ద గలమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగాలి పురపాలక సంస్థ పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి, వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా, కౌన్సిలర్లు గుణగంటి హేమ, ధరావత్ విజయ, రాపర్తి భవాని, శ్రీనివాస్, గండూరి రమేష్, పోలగాని మాధవి, కృష్ణ, భూక్యా లక్ష్మి, వల్దాస్ (రెబల్) శ్రీను, మున్సిపల్ డీఈ ప్రణయ్‌రెడ్డి, మేనేజర్ బుచ్చిబాబు, ఎం.డి.



గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, యాదగిరి, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా పాలనను మరింత బలోపేతం చేద్దాం

భానుపురి /సూర్యాపేట టౌన్



సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాలు, అనేక పోరాటాల స్ఫూర్తితో రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ఆ చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నా మని తెలిపారు.స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించు కోవడంతో పాటు, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజల గౌరవం, హక్కులు, సంక్షేమాన్ని కాపాడుతూ, ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శకతతో, సమానత్వంతో కూడిన ప్రజా పాలనను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరం కలిసికట్టుగా పనిచేసి తెలంగాణను మరింత ప్రగతిపథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కక్కిరేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బుల్లెట్ ట్రైన్ వచ్చేవరకు కళాకారుల మద్దతిస్తాం

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేట జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షలు బుల్లెట్ ట్రైన్ కోసం చేస్తున్న అఖిలపక్ష ఉద్యమానికి జిల్లాలోని అన్ని వర్గాల కళాకారుల మద్దతు సంపూర్ణంగా ఉంటుందని కోలాట కళాకారుల సీనియర్ మాస్టర్ కైలాసశీ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం బుల్లెట్ ట్రైన్ దీక్షలో 35 రోజు కూర్చున్న కోలాట కళాకారుల సంఘీ భావంగా పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రజల ఆకాంక్షలు పట్టించుకోని నేతలు 60 రోజులుగా కొనసాగుతున్న ఉద్యమా నికి కనీసం సహకరించాలని కోరారు. ఈ ఉద్యమానికి కళాకారులు తమ తలల ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పెద్దిరెడ్డి రాజా నిమ్మల శ్రీనివాస్ మల్లు నాగార్జున రెడ్డి చలమల నరసింహ డేవిడ్ కుమార్ శివకుమార్, రమణాచారి, ధర్మార్జున్, సలిగంటి వీరేంద్ర,బూర మల్సూరు, జర్నలిస్టు భూపతి రాములు ,వెలుగు వనిత, యార్కచర్ల శోభారాణి,జీడి బిక్షం, నెమ్మది వెంకటేశ్వర్లు, కెక్కిరేణి నాగయ్య,మట్టిపల్లి సైదులు, కోడి లింగయ్య, అఖిల్, వినయ్, యాకోబు రెడ్డి, బి రాంబాబు, గోపి, చిరంజీవి, మనోజ్ ,జగన్, ప్రసాద్, కునుకుంట్ల సైదులు, గంటనాగయ్య, వేల్పుల వెంకన్న, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్హతలతో పాటు నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో అవసరమని అన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఒకే వేదికపై వివిధ ప్రముఖ సంస్థల్లో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రావడం మంచి అవకాశమని పేర్కొన్నారు.నిరుద్యోగ యువత తమ విద్యార్హతలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఉద్యోగాలను ఎంపిక చేసుకుని, జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల యువత కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకో వాలని సూచించారు.యువతలో ఉన్న ప్రతిభకు సరైన అవకాశాలు లభిస్తే వారు స్వయం అభివృద్ధితో పాటు కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడగలరని డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు.కోదాడలో నిర్వహించే ఈ మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

బానుపురి /సూర్యాపేట టౌన్



వర్ధమానుకోటకు చెందిన గుండా సాయిరాం హైదరాబాదులో బీటెక్ చదువుతున్నాడు. పై చదువులకు ఆర్థికము గా ఇబ్బందులు పడుతున్నారు. సూర్యాపేట పట్టణ ఆర్య సంఘ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ని సంప్రదించగా దాతల సహకారంతో గురువారం 18 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజా పాలన దినోత్సవం

భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం



ప్రజపాల దినోత్సవం సందర్బంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్బంగా ఎస్పి నరసింహ జాతీయ జెండా ఎగురవేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచారు. అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీ లు ప్రసన్న కుమార్, రవి, సిఐ లు వెంకటయ్య, రామారావు, లక్ష్మినారాయణ, మగ్దుం అలి, ప్రవీణ్ కుమార్, నారాయణరాజు, జానయ్య, రాజశేఖర్, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

భానుపురి/చివ్వేంల



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు పక్కాగా అందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. చివ్వేంల మండలం చివేంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్లిన కలెక్టర్, విద్యార్థులతో నేరుగా సంభాషించారు. పాఠ్యాంశాలపై వారిని పలు ప్రశ్నలు అడిగి, వారి సందేహాలను ఎంతో ఓపిగ్గా నివృత్తి చేశారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, పారిశుద్ధ్య ప్రమాణాలను అడిగి తెలుసు కున్నారు. మెనూ ప్రకారం పరిశుభ్రమైన, పౌష్టికాహారాన్ని మాత్రమే వడ్డించాలని, వంటకాల తయారీలో ఎలాంటి అలసత్వం వహించవద్దని నిర్వాహకులకు స్పష్టం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను, రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో ఏవైనా మౌలిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై రమేష్, విద్యా శ్రీ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.